

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 12, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# కూనంనేనికి అడుగడుగునా జన నీరాజనం

- దేగలమడుగు టూ పాండురంగాపురం భారీ ర్యాలీ.
- కొత్తగూడెం నియోజకవర్గంలో ఉత్సాహంగా విజయోత్సవ ర్యాలీ
-చట్టసభలో జనం గొంతుకనవుతా
-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం,,సూర్య (మేజర్ న్యూస్ )- చట్టసభలో జనం గొంతుకనవుతానని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే భాధ్యతను విస్మరించబోనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు స్పష్టం చేశారు.సోమవారం సీపీఐ, మిత్రపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని దేగల మడుగు గ్రామం నుండి భారీ జన సందోహం నడుమ కూనంనేని విజయోత్సవ ర్యాలీ సాగింది. సుజాతనగర్, చుంచుపల్లి కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, పాత పాల్వంచ మీదుగా పెద్దమ్మ గుడి జగన్నాధపురం వరకు సాగింది. గ్రామ గ్రామాన జనం నీరాజనం పలికారు.

2 లో..

## మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణ పథకాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



4 లో..

## ప్రజా సమస్యలు పరిష్కారంలో జాప్యం చేయొద్దు

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- ప్రజాదర్బార్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.



2 లో..

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

## పేదలకు వరం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం

2 లో..

-మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలు అమలు
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)- నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వరమని అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి లో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం మండలానికి విచ్చేసిన జారెకు మండల నాయకులు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిహెచ్సిలో ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒకటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10లక్షలకు పెంచుతూ పథకం యొక్క కార్డులను జారె ప్రారంభించారు.

# ప్రజా సమస్యలు పరిష్కారంలో జాప్యం చేయొద్దు



సోమవారం
ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజాదర్బార్ నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందచేయాలని చెప్పారు. దరఖాస్తులను ఎండార్స్మెంట్ చేసి ఆయా శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం సిఫారసు చేసినట్లు చెప్పారు.

**– ప్రజాదర్బార్లో వచ్చిన దరఖాస్తులు ::–**

పాల్వంచ మున్సిపాల్టీ 3వ వార్డు, గాంధీనగర్ (శేఖరం బజర)కు చెందిన వ్యక్తులు మురుగుకాల్వ నిర్మాణం కొరకు గుంతలు తీశారని, దాదాపు మూడు నెలలు గడిచిపోయాయని, పూర్తి చేయని కారణంగా కాలువ దాటడం ఇబ్బందిగా ఉందని, దానిలో పడిపోతున్నారని అలాగే కాలువ అసంపూర్తి వల్ల మంచినీటి సరఫరా కూడా నిలిచిపోయందని, తక్షణం పనులు పూర్తి చేయించి సమస్యలను పరిష్కరించాలని కోరగా చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి, ఫైతండా, గేటు రేలకాయలపల్లి, మూడతండా, రంగురాళ్లబోడు గ్రామాలకు చెందిన గిరిజన రైతులు రుణాలు మంజూరు చేస్తామని యూనియన్ బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ ఆర్ఎవెస్ఆర్ పట్టాలు కలిగిన భూముల పత్రాలను తీసుకెళ్లారని, తదుపరి బ్యాంకులో నోటీసు బోర్డులో పెట్టారని కొన్ని గ్రామాలకు పంట రుణాలు మంజూరు చేశారని, మా గ్రామ పరిధిలో ఉన్న రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఎల్డీయంకు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపాల్టీ పరిధిలోని ప్రకాశ్నగర్కు చెందిన నిట్టా సుజాత తాను, తన కూతురు ఇద్దరము సికిల్ సెల్ అనీమియాతో భాదపడుతున్నామని, తన భర్త కిడ్నీ వ్యాధితో 2019 సంవత్సరంలో మరణించారని, కుమారుడు 2018లో డెంగీ వ్యాధితో మరణించారని, నిరుపేదలమైన తాము ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తన కూతురు ల్యాబ్ టెక్నిషియన్ కోర్సు చేసియున్నందున ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్యాధికారికి ఎండార్స్ చేశారు. జడ్పి కార్యాలయ పరిధిలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని 11 మంది అభ్యర్థులు చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జడ్పి సిఈఓకు ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం, విప్పల సింగారం గ్రామానికి చెందిన తన్నీరు రమేష్ బిటిపిఎస్ రైల్వే ట్రాక్ నిర్మాణంలో నివాస గృహాలు కోల్పోయిన తనకు ఆర్ అండ్ ఆర్ కాలనీలో 110 గజాలకు బదులుగా కేవలం 60 గజాల స్థలం మాత్రమే కేటాయించారని, తనకు 110 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తక్షణమే తగు చర్యలు చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అశ్వాపురం మండలం, అమెర్దా గ్రామానికి చెందిన గుజ్జుల వెన్నరెడ్డి, వెంకటలక్ష్మి 85 సంవత్సరాలు వయస్సు కలిగిన వృద్ధ దంపతులు తమ ముగ్గురు కుమారులు స్థిరాస్థి మొత్తాన్ని 5 ఎకరాలు చొప్పున పంచుకున్నారని, తమ సంరక్షణకు 4 ఎకరాలు పెద్ద కుమార్తెకు ఇచ్చామని, అట్టి భూమి కూడా తమకే ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరుగలేదని, విచారణ నిర్వహించి తమకు న్యాయం చేయాలని చేసిన పిర్యాదును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం లీగల్సెల్ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవుని ముసుగులో గంజాయి రవాణా



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):: దేవుని ముసుగులో అక్రమంగా గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డ సంఘటన భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంది. సరిహద్దు రాష్ట్రం చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి కొనుగోలు చేసిన సుమారు 400 కేజీల గంజాయిని దేవుని రథంలా ఏర్పాటు చేసిన ఆటోలో భద్రాచలం మీదుగా తరలిస్తుండగా ఖచ్చితమైన సమాచారంతో టాస్క్ ఫోర్స్, భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు. గంజాయి, వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేశామని భద్రాచలం పోలీసులు తెలిపారు.

## ప్రజా పాలనలో అభివృద్ధి నా ధ్యేయం

**– శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.**



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను పినపాక నియోజకవర్గం లో మణుగూరులో ఏరియా హాస్పిటల్ లో మొట్టమొదటిసారిగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని, మరియు మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలుత బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఈ అవకాశ ఎంతో ఉపయోగపడుతుందని ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో 30 పడకల ఆసుపత్రి, అనంతరం వంద పడకల ఆసుపత్రిని నిర్మాణం చేపట్టడం జరిగిందని అంతేకాకుండా పారిశ్రామికంగా పినపాక నియోజకవర్గం లో గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిరుద్యోగ సమస్యను పరిష్కారానికి భద్రాద్రి పవర్ ప్లాంట్ ను పదివేల కోట్లతో నిర్మాణం చేపట్టామని అంతేకాకుండా మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో విద్య వైద్య రంగాలలో అనేక అభివృద్ధి సాధించడంలో తాను ఏనాడు వెనకంజ వేయలేదని ఆయన అన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో ఈ నియోజకవర్గ అభివృద్ధి పాటు ప్రజాసంక్షేమం ప్రజా పాలనలో మరింత మెరుగైన సేవలు అందించడానికి స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఏరియా ఆసుపత్రిలో సమస్యలపై వివరణ అడిగిన ఎమ్మెల్యే. మణుగూరు ఏరియా ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు, ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది కొరత, హాస్పటల్లో పరికరాలు లేక ఇబ్బంది పడుతున్నట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన ఈ సమావేశంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార సంఘం డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీపీ కరివేది వెంకటేశ్వర్లు, ఏరియా హాస్పటల్ సూపరిడెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందు నూతన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన స్వాగతం

**-గజమాలతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**

**- కరెంట్ ఆఫీస్ నుండి గోవింద్ సెంటర్ వరకు ర్యాలీ**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన కోరం కనకయ్య తొలిసారిగా ఇల్లందు వస్తున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు సోమవారం నాడు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కోరం పట్టణంలోని సుభాష్ నగర్ వద్ద కు రాగానే ఆయనకు పెద్ద ఎత్తున ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డ డానియల్, కౌన్సిలర్లు అంకపాక నవీన్, వార రవి, మొగిలి లక్ష్మి, సర్పంచులు, వార్డు మెంబర్లు ఇతర ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కరెంట్ ఆఫీస్ చేరుకోగానే తొలుత ఖమ్మం రోడ్ లోని ఆంజనేయస్వామి ఆలయంలో కనకయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడనుండి జెకె కాలనీ మీదుగా జగదంబ సెంటర్ చేరుకోగానే కార్యకర్తలు గజమాలతో ఆయనను సత్కరించారు. అక్కడనుండి ఆమ్ బజార్ మీదుగా బుగ్గ వాగు సెంటర్ కొత్త బస్టాండ్ ల మీదుగా గోవింద్ సెంటర్ చేరుకున్నారు. ఈ ర్యాలీలో డీజే డాన్సులతో కార్యకర్తలు చూపరులను అలరించారు. కోలాట దళాలు, కోయనుత్యాలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీలో ప్రజలు కనకాయపై పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ధనుంజయ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి జగన్నాథం, పింగళి నరేష్, మాజీ పట్టణ అధ్యక్షులు ఎస్కే జానీ, మాజీ కౌన్సిలర్ భోగ నందకిషోర్, ఐ ఎన్ టి యు సి ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జగన్నాథం, సెంట్రల్ కమిటీ నాయకులు కొండూరి చిన్న, మహబూబ్, గూడ బాబురావు, బత్తుల వెంకటనారాయణ, ఆర్ పోశం, అఖిలభారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం, మహిళ కాంగ్రెస్ నాయకులు గాలి పెల్లి స్వరూప, మేదరి నిర్మల, బత్తుల చెంచమ్మ , బడుగు సాంబమూర్తి ,బోళ్ళ సూర్యం ,ఎంపీటీసీ రాము, సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.




## పేదలకు వరం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం



అదే విధంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రజలకు ఆరు గ్యారెంటీలను అదికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని వాగ్దానం చేశారని, డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా అదికారంలోకి వచ్చిన రేండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. మహిళలకు వయస్సుతో సంబంధం లేకుండా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్లలో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ అందిస్తారని చెప్పారు. ఇది మహిళా సాధికారతకు దోహదపడడంతో పాటు ఆర్టీసీ బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రతి మహిళా ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమని అన్నారు. దీని ద్వారా పేదలు కూడా కార్పొరేట్ వైద్యం పొందవచ్చునని పేర్కొన్నారు. అదే విధంగా స్థానిక రింగ్రోడ్ సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు జూపల్లి రమేష్, జేష్ట సత్యనారాయణ చౌదరి, ముబారక్ బాబ, మొగళ్ళపు చెన్నకేశవరావు, జూపల్లి ప్రమోద్, చిన్నంశెట్టి సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, సర్పంచ్లు నార్లపాటి సుమతి, అట్టం రమ్య, ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల, నండ్రు రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేనికి అడుగడుగునా జన నీరాజనం



ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. మిత్రపక్షాల పార్టీల నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి తన గెలుపులో భాగమయ్యారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రాంతానికి తను ఎనలేని కృషినందిస్తానని చెప్పారు. పాల్వంచ కొత్తగూడెం రెండు ప్రాంతాలు మున్సిపాలిటీగా చలామణి అవుతున్నాయి, ఈ రెండింటిని కలిపి కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కార్పొరేషన్ అయ్యేవిధంగా చేస్తానన్నారు. అంతేకాకుండా కొత్తగూడెం పరిసర ప్రాంతాలైన నరసింహసాగరం పేదల మడుగు మంగపేట, నిమ్మలగూడెం, సుజాతనగర్ లాంటి ఏజెన్సీ లేని ప్రాంతాలలో కొన్ని పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. గత 45 ఏళ్ల నుండి ఈ ప్రాంత ప్రజలు నాపై చూపుతున్న ప్రేమ ఎనలేనిదని అన్నారు. ప్రతి పేదవాడి అవసరాలను వారి స్థితిగతులను అనుక్షణం తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రభుత్వము నుండి అందవలసిన పథకాలను అందే వరకు వారి పక్షాన నిలబడి కొట్లాడతానన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో అభిమానులు మీద కుల సంఘాల నాయకులు వ్యాపార వర్గాలు రాజకీయ నాయకులు కూనమనేని కి నీరాజనాలు పట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, కాంగ్రెస్ వు, డాక్టర్ శంకర్ నాయక్, నాగ సీతారాములు, తోటా దేవి ప్రసన్న, దాంతోటి పౌల్, సిపిఎం నాయకులు కాసాని ఐలయ్య, వీర్ల రమేష్, నల్లగోపు పుల్లయ్య, సిపిఐ నాయకులు బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, దుర్గారాశి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్ రావు, ఏ. సాయిబాబు, కె.జమలయ్య, వీరస్వామి, మల్లికార్జున్ రావు, కె.రత్నకుమారి, ధనలక్ష్మి, లక్ష్మీపతి, రాహుల్, భూక్య శీను, మునిగడప వెంకన్న, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–టేకులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మూడు నెలలకు జరిగే మండల సర్వసభ్య సమావేశము ఎంపిటిసిల కోరం పూర్తిగా లేనందున వాయిదా వేసినట్లు ఎంపీడీవో వీరబాబు సోమవారం తెలిపారు.మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహించే సర్వసభ్య సమావేశం కోరం పూర్తి కానందున మూడు గంటల వరకు చూసి వాయిదా వేయడం జరిగిందని, మూడు గంటలకు కూడా ఎంపీటీసీల కోరం పూర్తి కానందున వాయిదా వేయడం జరిగిందని అన్నారు. తదుపరి తేదీని ప్రజా ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు తర్వాత తెలియజేస్తామన్నారు.

## ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసిన రేషన్ డీలర్లు.



టేకుల్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ను టేకులపల్లి మండలంలోని స్వగ్రామమైన కోయగూడెంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారము పుష్పగుచ్చం అందజేసి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు, ఉపాధ్యక్షులు ఎ. రామ, టేకులపల్లి మండల అధ్యక్షులు ఎ. సంతు లాల్ , టేకులపల్లి మండల డీలర్లు బి. బాలు, జి. హేమచందర్ , జి. కళ్యాణ్, డి.తవురియా, వెంకటేష్, గోపి, భాస్కర్, నగేష్ రావు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వఆరుగ్యారెంటీలపైకళా జాత

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమంలో భాగంగా చేపడుతున్న ఆరు గ్యారెంటీ లపై జిల్లా సమాచార పౌర సంబందాల శాఖ డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో సంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ పథకాల పై టేకులపల్లి సెంటర్ లో కళాజాత సోమవారము నిర్వహించినట్లు తెలిపారు.6 గ్యారెంటీలలో ఒకటైన మహా లక్ష్మి పథకం ఉచిత బస్ సర్వీస్ ను మహిళలు అందరూ ఉపయోగించుకోవాలని తెలియజేస్తూ పాటల ద్వారా మండల ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో కళాకారులు.బాలు, ముసా,నందు,నరేంద్ర, నీలా,స్నేహ,కౌసర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఆదుకోవాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మీచాంగు తుఫాన్ తో వరి, మొక్కజొన్న, పత్తి,మిర్చి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం గుండాల మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల ఎంపీపీ ముక్తిసత్యం, గుండాల జెడ్పిటిసి వాగబోయిన రామక్క, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రంగురంగు జండాలతో గ్రామాల్లోకి వచ్చిన నాయకులు మీ చాంగు తుఫానుతో గుండాల మండలంలో వివిధ గ్రామాలలో అనేక మంది రైతులు పంటలేసి నష్టపోయారని వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు, నేడు, రేపు ఈ పేద ప్రజల పక్షాన పోరాడేది న్యూ డెమోక్రసీ పార్టీ అనిఅన్నారు.కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో పంట నష్టంపై సర్వే నిర్వహించి రైతుల్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ– అఖిలభారత రైతుకుల సంఘం (ఏఐకేఎంఎస్ ) మండల నాయకులుఅరేం నరేష్, గడ్డం లాలయ్య,జరుపుల కిషన్, పాయం ఎల్లన్న, ఈసం కృష్ణన్న, బత్తిని సత్యం,ఎస్కే అజ్గర్,తాటి రమేష్తదితరులు పాల్గొన్నారు.

## నేస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



బూర్గంపాడు సూర్య(మేజర్ న్యూస్) –మండలపరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇదే గ్రామానికి చెందిన కంటే కుమార్ కి రూ 6000 అర్థిక సహాయం అందించడం జరిగింది.ఇతని తండ్రి సాయిబు గత పది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోవడంతో తల్లి నర్సమ్మ కూలీ పనిచేస్తూ కుమార్ ను బాగా చదివించింది.చదువు లో ఎప్పుడు ముందు వుండేవాడు,కానీ విధి చిన్న చూపు చూడటంతో తల్లి నర్సమ్మ కూడా గత ఏడు సంవత్సరాల క్రితం చనిపోవడం జరగింది.తన తల్లి నర్సమ్మనే ప్రపంచంగా భావించే అతను ఆమె చనిపోవడంతో డిప్రెషన్ లోకి వెళ్ళిపోయాడు.అదే డిప్రెషన్ లో వున్నా కుమార్ గత పది రోజుల క్రితం తీవ్ర అనారోగ్యంతో వుండగా బందువులు ,స్నేహితులు ఖమ్మంలోనే ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. గతం వారం రోజులుగా వైద్యం అందించిన ఫలితం లేకపోవడం వలన వైద్యులు ఇంటికి తీసుకు వెళ్ళమని చెప్పడంతో కనీసం హాస్పటల్ బిల్ కూడా కట్టలేని పరిస్థితిలో వున్నా కుమార్ కు సహాయం అందించేందుకు గాను తన స్నేహితులు కొంత సహాయం చేయడంతో పాటుగా ఈ విషయం మా నేస్తం ట్రస్ట్ దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం కుమార్ స్నేహితులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ 6000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి ,వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి ,సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్,జాయింట్ సెక్రటరీ ఆవుల శివ నాగిరెడ్డి,సభ్యులు సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండారెడ్డి, పేరం రామిరెడ్డి , సంక సురేష్, డి బాల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి నూతన జిల్లా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా అధ్యక్షులు కె వీ రంగాకిరణ్





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం పట్టణ పరిధిలో బీజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ నూతన కార్యాలయములో కార్తీకమాసం శుభసందర్భాన బీ జె పి జిల్లా నూతన అధ్యక్షులు కె వీ రంగాకిరణ్ సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి నూతన కార్యాలయాన్ని త్వరలో అధికారికంగా ప్రారంభిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు హాజరవుతారని తెలిపారు.ఈకార్యక్రమంలో. ఆర్ ఎస్ ఎస్ విభాగ్ కార్యవాహ రామచంద్ర రావు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యెడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, %దీమీ% నాయకులు మాధవ్ నాయక్ ,వెంకట్ రెడ్డి ,నియోజకవర్గ ఇంఛార్జి టి నరేంద్ర బాబు ,చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు ,సుజాతనగర్ మండల అధ్యక్షులు రాజేష్ నాయక్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడిపటి రవీందర్ ,జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు గారు,%ాజ% మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు , ఓబీసీ జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాసరావు రావు,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్ర ప్రసాద్ , పాల్వంచ ప్రధాన కార్యదర్శి రాపాక రమేష్ .తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించండి.

టేకులపల్లి , సూర్య (మేజర్ న్యూస్)– కార్మిక వర్గ దిక్కుసూచి ఎఐటియుసి వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సంఘం ఎఐటియుసి ని గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో కేఓసిగని వద్ద ఎఐటియుసి సింగరేణి ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 27వ తేదీన జరుకు ఎన్నికల్లోపోరాడే సంఘం ఎఐటియుసి నక్షత్రం(చుక్క) గుర్తు కు ఓటు వేసి కార్మిక హక్కులను కాపాడు కోవాలని సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచి సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సబ్యులు గుగులోత్ రాంచందర్,బొల్లి కొమరయ్య , ఫిట్ సహయ కార్యదర్శి షేక్ సర్వర్,వేంగళ రవి, రంజీత్, ఇబ్రహీం, నవీన్, బుర్ర శ్రీరాములు, జాన్ మహ్మద్, షేక్ వళి, జివి శ్రీనివాస్,సాయి, శారదా తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం నియోజవర్గ ప్రజానీకం తరపున ఎమ్మెల్యేగా ఉంటా

- అందరి కృషితోనే ఎమ్మెల్యేగా గెలిచా
- విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు








**సుజాతనగర్ సూర్య (మేజర్ న్యూస్)** -సిపిఎం కాంగ్రెస్ టిడిపి టీజేఎస్ ప్రజాపంథా పార్టీలు సమిష్టి కృషితోనే భారీ మెజార్టీతో గెలవడం జరిగిందని కొత్తగూడెం నియోజవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.సోమవారం మండలంలోని దేగలమడుగు గ్రామం వద్ద విజయోత్సవ ర్యాలీ ప్రారంభం జరిగింది.ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు,మహిళలు మంగళ హారతులు పూలమాలలతో కూనంనేనికి ఘన స్వాగతం పలికారు,డప్పు చప్పులతో బాణా సంచలతో యువకులు సంబరాలు జరిపారు.దేగల మడుగు గ్రామం నుండి సుమారు 2000 మందితో ఓపెన్ టాప్ వాహనంపై సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, వివిధ పార్టీల నాయకులతో ర్యాలీ ప్రారంభమైంది. నాయకులగూడెం లోని ఆంజనేయస్వామి ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధులు కుమారి రామయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడనుండి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో కూనం నేని మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలంతో ఉండాలని సిపిఐ సిపిఎం ఐక్యంగా గెలుపు కోసం కృషి చేశానన్నారు. ఉమ్మడి జిల్లాలో 8 కాంగ్రెస్ ఒకటి సిపిఐ గెలుపొందామని భద్రాచలం అనివార్య కారణాలతో కోల్పోవవలసి వచ్చిందని పదికి పది జిల్లా నుండి గెలిచిన ఘనత మనకే దక్కేదన్నారు.మన జిల్లాకు ముగ్గురు మంత్రులు వచ్చారని గతంలో వచ్చిన దాఖలు లేవన్నారుమల్లు బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు కు మంత్రివర్గంలో మన జిల్లాకు అత్యధిక ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు.మంగపేట లక్ష్మీదేవి పెల్లి నిమ్మల గూడెం కోమటిపల్లి గ్రామాలలో ఐటి హబ్ పారిశ్రామిక కేంద్రం గా మార్చాలని నా ఆలోచన ఎలా ఉందన్నారు80 వేల ఓట్లు రావడం అంటే మామూలు విషయం కాదని కొత్తగూడెం నియోజకవర్గం పుట్టిన తర్వాత ఇదే మొదటిసారి అని ఆనంద వ్యక్తం చేశారు.కొత్తగూడెం నియోజకవర్గం తరఫున ఎమ్మెల్యేగా ఉంటానని సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య,కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బందెల నరసయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, దుర్గారాశి వెంకన్న, రాష్ట్ర రైతు సంఘం నాయకులు ముత్యాల విశ్వనాథం,సిపిఐ మండల కార్యదర్శి భూక్య దసురు,సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు,సహాయ కార్యదర్శి పొదిలా శీను,సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, తాళ్ల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు తాళ్లూరు పాపారావు, ధర్మారావు, సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, సిపిఐ మండల నాయకులు వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, కొమరయ నాగేశ్వరరావు, మండే నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు భద్రరావు, సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, ప్రజాపంద నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణ పథకాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే పాయం





మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ లో భాగమైన మహాలక్ష్మి పథకామైన మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణ పథకాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. మహిళలతో పాటు ప్రయాణం అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల గురించి అలోచించి ఉచిత ప్రయాణం కార్యక్రమం ని తలపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబెర్ చందా సంతోష్, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ కాటిబోయినా నాగేశ్వరరావు, మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్,అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత,మణుగూరు వైస్ ఎంపీపీ కరివేదా వెంకటేశ్వరరావు,కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,సర్పంచులు, ఉపసర్పంచులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను సన్మానించిన వల్లాల రంజిత్ కుమార్.



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)– ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గము నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా అసెంబ్లీ మందిరంలో ప్రమాణ స్వీకారం చేసి తొలుత ఇల్లందు వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్యను బాలాజీ నగర్ పంచాయతీ సంజయ్ నగర్ వార్డ్ నెంబర్ వల్ల రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షుడు పులి సైదులు ఘనంగా పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఇంద్రనగర్ పంచాయతీ ఉపసర్పంచ్ ఎల్లయ్య, నాయకులు రాజయ్య,దిలీప్, సంపత్,కృష్ణ, యునిస్ తదితరున్నారు.

## కనులపండుగగా ఆది దంపతుల కళ్యాణ మహోత్సవం..





**–ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాసశివరాత్రిని పురస్కరించుకొని కనుల పండుగగా ఆది దంపతుల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. లయకారుడు వరుడై పెళ్లి పీటలు ఎక్కగా.. లోకమాత పార్వతి దేవి వధువుగా పెళ్లి మండపానికి చేరగా..ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ సంప్రదాయ రీతిలో శివపార్వతుల కళ్యాణం జరిపించారు .కళ్యాణ మహోత్సవానికి కన్యాదాతగా ఆలయ అభివృద్ధి ప్రదాత– ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త– హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు వ్యవహరించి శివపార్వతులకు పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, భారతీ, గొళ్ళ పుల్లారావు, సక్కుబాయి, బాలాజీ ఆలయ మాజీ ధర్మకర్త ఉపేందర్ రెడ్డి, బిజెపి నాయకులు జబ్బురు రమేష్, దంపతులు పాల్గొన్నారు. కార్తీక మాస శివరాత్రిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని గోదావరి ఎరువుల షాప్ యజమాని శ్రీహరి భక్తులతో కలిసి ఏర్పాటు చేశారు. కార్తీక మాస చివరి సోమవారం మాస శివరాత్రి కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. మహిళా భక్తులు ఆలయంలో దీపోత్సవం నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– క్షణికావేశంలో పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పడుగొనిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొడవటంచ గ్రామానికి చెందిన ఈసం జంపరాజ్ (28) గత నాలుగైదు రోజుల నుండి చేను పనికి వెళ్లకుండా గ్రామంలో తిరుగుతున్న నేపథ్యంలో తండ్రి మందలించాడు. దాంతో మనస్థాపం చెంది క్షణికావేశంలో ఆదివారం రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించాడు. వెంటనే గమనించిన కుటుంబీకులు 108 వాహనం ద్వారా గుండాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం కొత్తగూడెం పట్టణానికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. అందరితో కలివిడిగా ఉండే జంపరాజ్ మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నీలాద్రీశ్వరుని దర్శించిన ఎమ్మెల్యే మట్టా

**- ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు**
**- పెనుబల్లి మండలంలో ఎమ్మెల్యే మట్టా దంపతులు**
**- విజయ తిలకాలు దిద్దిన మహిళలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సత్తుపల్లి నియోజకవర్గం చరిత్రలో తొలి మహిళ శాసనసభ సభ్యురాలుగా ఎన్నికైన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలంలోని లంకపల్లి, రామచంద్రాపురం, భవనపాలెంలో పర్యటించారు.

**లంకపల్లిలో రాగమయి**

లంకపల్లి గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తూ మాజీ ఆత్మ డైరెక్టర్ నున్న రామకృష్ణ ఇంటిలో మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు. ఎమ్మెల్యే మట్ట రాగమయి, డాక్టర్ దయానంద్ విజయకుమార్ లను లంకపల్లి గ్రామంలో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా గెలుపొంది లంకపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు నున్నా రామకృష్ణ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులతోఎమ్మెల్యేరాగమయిదయానంద్ మాట్లాడారు.

**రామచంద్రపురంలో రాగమయి**

పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో మట్టా రాగమయి దయానందులు పర్యటించారు. ఏరుగట్ల మాజీ సర్పంచ్ షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులకు మహిళలు భారీగా చేరుకుని హారతులు పట్టి విజయ తిలకాలు దిద్ది ఘన స్వాగతం పలికారు. కరిముల్లా నివాసంలో పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ముచ్చటించి తేనీటి విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాగమయికి గ్రామస్తులు తమ సమస్యలపై వింత పత్రాలు అందించారు.





**నీలాద్రిశ్వరాలయంలో రాగమయి**

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా నీలాద్రిశ్వర ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారి స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే రాగమయి దయానంద దంపతులను పూర్ణకుంభ కలశాలతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. అనంతరం నీలకంఠుడిని దర్శించి పంచామృతాలతో అభిషేకించి మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు





నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని పాల్గొని తిలకించారు. ఎమ్మెల్యే దంపతులు భక్తులతో కలిసి దీపాలు వెలిగించి కార్తీక మాస విశిష్టతను భక్తులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, నున్నా రామకృష్ణ, చీకటి రామారావు, అలుగోసు చిన్నస్వామి, బొర్రా కోటేశ్వరావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మాధవరెడ్డి, వంగా దామోదర్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కావిడి శ్రీను, బానోతు భీమా, మేకతొట్టి కాంతయ్య, పసుమర్తి ఉమామహేశ్వరరావు, నారాయణ వరపు శ్రీనివాసరావు, పంది వెంకటేశ్వరరావు, వీరబోయిన ప్రకాష్, మామిళ్ళ సత్యనారాయణ, భుఖ్య రాజబాబు, ఈవో రమణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు పూర్తి చేయండి

**-సర్వసభ్య సమావేశంలో పిఆర్ ఏఈకి సూచించిన ఎంపీపీ బీరవల్లి రఘు**
**-రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి నూతన రేషన్ కార్డులు ముంజూరు చేయించండి**





**కల్లూరు డిసెంబర్ 11 (సూర్య న్యూస్):**

గ్రామ సర్పంచ్ ల పదవీ కాలం పూర్తి కావచ్చిందని గ్రామాల అభివృద్ధికి లక్షల్లో పెట్టుబడులు పెట్టిన సర్పంచ్ లకు లక్షల్లో బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని సమయం తక్కువగా ఉండడంతో సకాలంలో బిల్లులు యంబి చేయించి త్వరగా బిల్లులు మంజూరయ్యేలా చేయాలని పంచాయతీంరాజ్ శాఖ అధికారులకు ఎంపీపీ బీరవల్లి రఘు సూచించారు.సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీరవల్లి రఘు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అధికారులతో ప్రజా సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఆయన అధికారులతో చర్చించారు. జనవరి 31తో గ్రామసర్పంచ్ ల పదవీకాలం ముగుస్తుందని గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు రికార్డు రూపంలో ఉంటే పదవి కాలం అనంతరం ప్రత్యేక అధికారుల పాలనలో బిల్లులు మంజూరు చేయించుకోవడానికి అవకాశాలు ఉన్నాయని, లేనిచో గ్రామ సర్పంచులు నష్టపోయే అవకాశం ఉందని పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సర్పంచులకు నష్టం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అదేవిధంగా అకాల వర్షంతో నష్టపోయిన పంట వివరాలను వ్యవసాయ శాఖ అధికారిణితో మాట్లాడారు. పూర్తిస్థాయిలో పంట పెట్టుబడులు పెట్టి పంట చేతికి అందే సమయానికి ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోవడం దురదృష్టకరమని వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ ఒక్క రైతు నష్టపోకుండా పంట నష్టం ఇప్పించాలని అన్నారు. నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవలసిన హార్టికల్చర్ అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవటంతో పంట నష్ట వివరాలను అంచన వేయలేక పోతున్నామని సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చేస్తామని అన్నారు.

సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు పెండింగ్ లో ఉన్నాయని నూతన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో లబ్ధిదారులకు న్యాయం చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేటు వైద్యశాలలో వైద్యం కోసం పది లక్షల రూపాయలు ఇస్తుందని దానికి రేషన్ కార్డులను తప్పనిసరి చేయటంతో మండలంలో చాలామందికి రేషన్ కార్డు లేవని వెంటనే నూతన రేషన్ కార్డులను మంజూరు చేయించి ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రజా ప్రతినిధులు సూచించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఉపాధి కూలీలకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పలు శాఖలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, ఎంపీడీవో రవికుమార్, తహశిల్దార్ పులి సాంబశివుడు, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## నూతన మంత్రి పొంగులేటికి శాలువాలతో ఘన సన్మానం

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (11) :**



రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి స్వగ్రామ మండల పరిధి లోని నారాయణపురం గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూల బొకే అందించి అభినందనలు తెలియజేసిన సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు బంజారా సంఘ నాయకులు ధారావత్ నాగరాజు దొడ్డా అమ్ములు దొడ్డా కిషోర్ చీపు మధు కాల్నేని సాయిరాం ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన తిలక్





**సూర్య మేజర్ న్యూస్...**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మరియు వ్యవసాయ , చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను వారి స్వగృహం కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి , ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు , మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్.

# రేషన్ కార్డులు లేనివారికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలి

## -ఎంపీటీసీ కొండూరి కిరణ్ కుమార్



కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (11) : సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ కొండూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ , కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ,ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలు పేదలకు అందాలంటే రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కొండూరు అన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతన్నలకి నష్ట పరిహారం అందేలా చూడాలన్నారు.ఆగి పోయిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ పనులు ఈ ప్రభుత్వం లో కొనసాగించేలా తీర్మానం చేయాలని అధికారులను ఆయన డిమాండ్ చేశారు.జాబ్ కార్డులు లేనివారికి కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌లను కలిసిన

## -కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ డిప్యూటీ సీఎం ఆర్థిక, విద్యుత్ శాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ లు తొలిసారిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్య టనకు రావడంతో బోనకల్ కు చెందిన కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ మధిర లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా వారిని శాలువాతో సత్కరించి, పేద పిల్లల చదువులకు ఉపయో గపడే పాఠ్య పుస్తకాలను బహూకరించారు. మీ నాయకత్వంలో అభి వృద్ధి, సంక్షేమం ఫలాలు ప్రజలందరికీ అందేలా కృషి చేయాలన్నారు.

# వైరా ఎమ్మెల్యేని కలిసిన సిఐ,ఎస్ఐలు



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 11) కొత్తగా ఎన్నికైన వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ ను సింగరేణి సిఐ తిరుపతిరెడ్డి,కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావులు సోమవారం కలిశారు. ఖమ్మంలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ అధికారులు మండలంలోని శాంతిభద్రల పై చర్చించారు.శుభాకాంక్షలు తెలిపిన నాయకులువైరా శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మాలోత్ రాందాస్ నాయక్ ను కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పంచాయతీల వారీగా సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి ప్రణాళికతో ముందుకు పోవాలని నాయకులు కోరారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్ నాయకులు మాజీ జెడ్పిటిసి భానోత్ దేవ్లా నాయక్,సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరా లాల్,కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు,మంది వీరప్రతాప్( టోనీ),గుగులోతు శీను, మల్లెల నాగేశ్వర రావు,గుగులోత్ బీముడు, తోటకూరి రాంబాబు పాల్గొన్నారు.

# లయనిజం ఎక్కడ అవసరం ఉంటేఅక్కడ ఉంటుంది

## -ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘటమనేని బాబురావు






వైరాసూర్యమేజర్ న్యూస్:బ

ప్రపంచంలో ఏ దేశంలోనైనా లయనిజం ఎక్కడ అవసరం అనుకుంటే అక్కడ ఉంటుందని లయన్స క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమ నేని బాబురావు అన్నారు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వైరా విచ్చేసిన ఆయన క్లబ్ సభ్యులు ఉద్దేశించి జిల్లా గవర్నర్ సిహెచ్ వి శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా క్లబ్బులు సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు మిషన్ 1.5 పిలుపుమేరకు 15 లక్షల మంది సభ్యత్వాలను చేర్పించాలని ఉద్దేశంతో ఉన్నారని అన్నారు ప్రస్తుతం 13 లక్షల మంది సభ్యత్వాలు వున్నాయి అని అన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో 15 లక్షల టార్గెటు పూర్తిచేయలని ఆలోచనతో ఉన్నామని ఆయన తెలిపారు ఈ క్రమంలో జిల్లా 320%జు% లో 200 మంది సభ్యులు చేర్పించవలసి ఉంటుందని ఆయన తెలిపారు ప్రతి క్లబ్ నుండి ఐదుగురు కొత్త సభ్యులను చేర్పించాలని ఆయన తెలిపారు మెంబర్షిప్ పెరుగుదల కొరకు 1.5 మిలియన్ల భాగంగా ఎల్ సి ఐ ఎఫ్ ఎంజీఎఫ్ సేకరణ ప్రతి క్లబ్ నుండి చేర్పించాలని ఆయన తెలిపారు అదేవిధంగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ లైన్ అరవింద్ రెడ్డి నాయకత్వంలో ఫౌండేషన్ యొక్క అవునత్యాన్ని లైన్ మెంబర్లు అందరికీ తెలియపరచడం కోసం 25 వేల డాలర్లు ఒక వారం రోజులు ఇస్తామని ప్రామిస్ చేశారని బాబురావు తెలిపారు జిల్లాలో క్లబ్ నాయకులు కొత్త సభ్యులు చేర్పిస్తామని కొత్త క్లబ్బులు ఇస్తామని కూడా చెప్పటం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ నరేందర్ రెడ్డి జి ఎల్ టి కోఆర్డినేటర్ ఆవుల గోవిందరావు మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్రావు వైస్ డిస్టిక్ గవర్నర్ 2నంబూరి మధుసూదన్ రావుఘాట్ అంబాసిడర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ మోత్కూరి మురళీధర్ రావు దారా కృష్ణారావు ఏ రాఘవరెడ్డి జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ సాతులూరి సత్యనారాయణ ట్రెజరర్ రాయల శాంతయ్య జి ఎం టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు రీజన్ చైర్మన్ లు లగడపాటి ప్రభాకర్ రావు గబ్బెట రాజయ్య కొటారు చలపతిరావు జోన్ చైర్మన్ లు మందపాటి ప్రభాకర్ రెడ్డి డిపిసి రావు కొరకప్పుల శ్రీధర్ గౌడ్ రీజన్ సెక్రెటరీ వై బుచ్చి రామారావు ఎఫ్ డబ్ల్యుసి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి వైరా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పెనుగొండ ఉపేందర్ రావు గ్రేట్ విజన్ క్లబ్ ప్రెసిడెంట్ వుంద్రు వరలక్ష్మి క్లబ్ సభ్యులు గద్దె నీరజ పులి కృష్ణార్జునరావు ఏపూరి రాజారావుచింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు అబ్బురి రమేష్ తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం,సూర్య(మేజర్ న్యూస్)



రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులుగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తొలిసారిగా ఖమ్మం వచ్చిన సందర్భంగా వారి స్వగృహంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాత్రికేయులతో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శీనన్న గత ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేసి, అనుకున్నట్లుగా బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడం జరిగిందని, ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ప్రజా హృదయనేత శీనన్నకు కీలకమైన బాధ్యతతో కూడిన శాఖలు రావడం చాలా ఆనందంగా ఉందని, జిల్లా వ్యాప్తంగా యాదవ కురుమలు, బడుగు బలహీన వర్గాల వారు, గత ప్రభుత్వ హయాంలో నిరంకుశ విధానాల వల్ల మోసపోయిన వారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలుపుతో భరోసాతో ఉన్నారని, పొంగులేటి అభిమానులు కార్యకర్తలు చాలా సంతోషంగా ఉన్నారని, హర్షం ప్రకటించారు. ఓటమిపాలైన వారు ఆవేశంతో రెచ్చగొట్టే విధంగా కార్యక్రమాలు చేసే అవకాశం ఉందని, అందరూ సంయమనం పాటించాలని, అక్కడికి వచ్చిన సందర్శకులకు శీనన్న సూచించారని మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, ప్రముఖ డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న

## -జనసేన మండల అధ్యక్షుడు సచ్చు స్రవంతి కన్నా

రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్



డిసెంబర్ 11 రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో రామాలయంలో ఆలయం సోమవారం నాడు అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సచ్చు స్రవంత్ ఖన్నా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖన్నా మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు అని తెలిపారు అయ్యప్ప స్వాములు మాల ధారణ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఇరుముడి తీసుకుంటున్న అయ్యప్ప మాలదారులకు పూలమాల వేసి ఆశీర్వాదం పొందారు.అయ్యప్ప స్వామి శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనం మొక్కలు చెల్లించుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరారు అయ్యప్ప స్వామి ఇరుములు ఉండడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

# గ్రీవెన్స్ డే లో సమర్పించిన దరఖాస్తుల పై పరిష్కార చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**





**ఖమ్మం,(సూర్య బ్యూరో)**"గ్రీవెన్స్ డే"లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వైరా మండలం జింకలగూడెం, తాటిపుడి గ్రామంకు చెందిన ఎస్.కె. లాల్‌బీ తన సదరన్ సర్టిఫికేట్‌లో ఫోటో, ప్రభుత్వ అధికారుల సంతకాలు ప్రింటు కాలేదని సరిచేయించగలరని, తనకు ట్రైసైకిల్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి బిసి, ఎస్సి కాలనీకి చెందిన కొప్పుల వెంకటరామిరెడ్డి తన కుమార్తె కొప్పుల రమాదేవికి మార్చి, 2023లో వివాహం అయినందున రేషన్ కార్డులో తన కూతురు పేరును తొలగించగలరని కోరగా, కుమార్తెకు బదులుగా తన భార్య కొప్పుల జానకీ పేరును తొలగించారని అట్టి తప్పిదంను సరిచేయ గలరని సమర్పించిన దరఖాస్తును, కల్లూరుకు చెందిన టి. శిరీష రేషన్ నియామక పరీక్షలో తనకు అన్యాయం జరిగిందని, తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థిని ఎంపిక చేయడం జరిగిందని, తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం పడమటి తండాకు చెందిన బి. పద్మకుమారి తన కుమార్తె భూక్యా శ్రీలేఖకు మే, 2023న వివాహం జరిగినదని, కళ్యాణలక్ష్మీ మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తిరుమలాయపాలెం తహశీల్దారును ఆదేశించారు. ఖమ్మం నగరం రమణగుట్టకు చెందిన జి. నాగేంద్ర తనకు గల రెండు గదుల ఇంటికి రూ. 322 లు ఇంటిపన్ను చెల్లించడం జరిగేదని, నగరపాలక సంస్థ వారు మరల రూ. 32,299లు ట్యాక్స్ కట్టాలని తెలిపారని, విచారణ చేసి అట్టి ఇంటి పన్ను తగ్గించగలరని సమర్పించిన దరఖాస్తును నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరం రిక్కాబజర్‌కు చెందిన దుగ్గిరాల వెంకన్న తన మనవరాలు ఉషశ్రీ కి తండ్రి లేడని, ఎలాంటి ఆధారం లేదని తనకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లికి చెందిన పఠన్ పాషా తన కాళ్ళు చేతులు పడిపోయినానని ఏ జీవనాధారం లేదని తనకు పెన్షన్ మంజూరు కావడం జరిగిందని కాని పెన్షన్ జమ కావడం లేదని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. తన ఆరోగ్యం బాగు లేనందున చికిత్స చేయించాలని కోరగా, వెంటనే స్పందించిన కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డిసిహెచ్ఎస్ లను చర్యలకై ఆదేశించగా, అంబులెన్స్ రప్పించి, ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కు తరలించడం జరిగింది. పిడిఎస్‌యు ప్రతినిధి బృందం పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విడుదల చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. తల్లాడ మండలం మల్లవరం గ్రామంకు చెందిన దుగ్గిదేవర సామ్రాజ్యం మల్లవరం సర్వేనెం. 525/అ నందు 8 ఎకరాల భూమికి ఎన్‌ఓసి ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును, పెనుబల్లి మండలం చింతగూడెంకు చెందిన కొమ్మురమేష్ చింతగూడెం సర్వేనెం. 71/5 0.20 కుంటల భూమికి 1984లో పట్టా ఇవ్వడం జరిగినదని, ప్రభుత్వం స్వాధీనపర్చుకోవడం జరిగిందని, తిరిగి తనకు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించారు. ఇప్పటివరకు 1262 దరఖాస్తులు రాగా, 953 దరఖాస్తులు పరిష్కరించినట్లు, 219 దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా, 90 దరఖాస్తులు పరిష్కారానికి ఇతర సంబంధిత శాఖలకు ఫార్వార్డ్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఫార్వార్డ్ చేసిన దరఖాస్తుల పరిస్థితిని పర్యవేక్షించాలని ఆయన అన్నారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**– వీడియో కాన్ఫరెన్స్ లో సి. ఈ. ఓ వికాస్ రాజ్**



ఖమ్మం,(సూర్య బ్యూరో)18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై హైదరాబాద్ నుండి ఎన్నికల ప్రధాన అధికారి సోమవారం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని, అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్ ను, పోలింగ్ కేంద్రాల జి.ఐ.ఎస్. ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని తెలిపారు. జనవరి 6, 2024న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని, అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవో లు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరట్లగూడెం దేవాలయంలో చోరీకి యత్నం...!

## దేవత కళ్ల ను దొంగిలించిన దొంగ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఓ దేవాలయంలో దొంగ చోరికి యత్నించారు. కానీ ప్రయత్నాలు అనుకూలించకపోవటంతో అక్కడ నుంచి ఖాళీ చేతులతో వెళ్లలేక దేవాలయం ముందు ఉన్న ఓ దేవత కళ్ల ను తీసుకెళ్లాడు...అంతే కాకుండా దేవత చీరలను గుంజే ప్రయత్నం చేశాడు. ఈ దృశ్యాలను సీసీ పుటేజీలో రికార్డుయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోరట్లగూడెం లోని సమ్మక్క-సారక్క దేవాలయం ఉంది. ఈ దేవాలయంలో గుర్తు తెలియని దొంగ స్కూటీ వేసుకుని చోరి కి ప్రయత్నించాడు. దేవాలయం కు . ప్రధాన గేటు ను దాటే ప్రయత్నం చేశాడు. కానీ చివర వరకు ప్రయత్నం చేశాడు. అవకాశాలు లేకపోవటంతో చేసేది లేక వెనుతిరిగాడు.కాగా ఈ దృశ్యాలు దేవాలయంలోని సీసీ కెమెరాలు చిక్కాడు.స్కూటీ నెంబర్లు కనిపించకుండా స్టిక్కర్లను అంటించాడు. సీసీ ఫుటేజీ ఆధారంగా దేవాలయంలో దొంగతనంకు వచ్చిన యువకుడు మండలంకు చెందిన వాడిగా గుర్తించినట్లు తెలుస్తుంది.

# నేడు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



నేడు మంగళవారం ఉదయం 11 గంటలకు లక్ష్మీ నరసింహ గార్డెన్ నందు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయమన్నారు.తప్పనిసరిగా హాజరుకానున్నారు.కావున మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొంన్నుంటారు.

మొక్కులు చెల్లింపుకై జమాలపురం వరకు పాదయాత్ర..

# సంతోషం వ్యక్తం చేసిన పొంగిలేటి అభిమానులు

కొణిజర్ల సూర్య( మేజర్ న్యూస్)..తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ౹రావాలని,జిల్లాలో పోటీచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే ఎర్రుపాలెంమండలంలోని జమాలపురం లో గల వెంకటేశ్వర దేవాలయం వరకు కాలినడకన వచ్చి మొక్కులు చెల్లిస్తామని పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి.శ్రీనివాసరావు మొక్కిన మొక్కులు సాయపడ్డాయి.ఈ నేపదయంలో స్వగ్రామం పెద్దమునగాల గ్రామం నుండి కొంతమంది కార్యకర్తలతో సోమవారం పాదయాత్ర చేపట్టారు.రాష్ట్ర%శీ%లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావతమే కాకుండా ఉమ్మడి జిల్లాలో బలపరిచిన సిపిఐ అభ్యర్థి కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనంనేని.సాంబశివరావు తో పాటు 8మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన విషయం తెలిసిందే.రాష్ట్ర రెవిన్యూమంత్రి పొంగిలేటి.శ్రీనివాస రెడ్డి ఎన్నికల ముందు జిల్లా నుండి అసెంబ్లీ మెట్లు తాకనివ్వనని బి ఆర్ ఎస్ నాయకులకు ఎచ్చరించిన ప్రకారం మద్దతుగా దేవుణ్ణి వెడుకున్నట్లు పరికపల్లి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి వర్గంలో మన జిల్లాకు సముచిత స్థానం కల్పించి ముగ్గురిని వ్యవసాయ మంత్రి తుమ్మల,డిప్యూటీ సి ఎం బట్టి కి మంత్రిగా అవకాశం రావటం,వైరా నియోజకవర్గ%శీ% లో మాలోతు.రాందాస్ నాయక్ గెలవడం జిల్లా అభివృద్ధి కి సూచికం సంతోషంగా ఉందని కోరికలు నిరవేరటంతో పొంగిలేటి అభిమానులు మొక్కులు చెల్లించేందుకు పాదయాత్ర చేపట్టారు.రాష్ట్ర ప్రజానీకం సుభిక్షంగా ఉండాలనే అందరూ సంతోషంగా జీవించాలని కోరుతూ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు వివరించారు.



# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**మధిరలో ఇందిర డైరీ ప్రాజెక్టుకు శ్రీకారం**
**నాలుగు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా పరిశ్రమ**
**డైరీలో లాభాలు వాటాదారులకే**
**డిఆర్డిఓ, ఐకెపి అధికారులతో**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష**








**మధిర :సూర్య (మేజర్ న్యూస్)** ఇందిర పాడీ డైరీ ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తానని అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మధిర నియోజకవర్గానికి విచ్చేసిన ఆయన సోమవారం స్థానిక మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశమై ఇందిరా డైరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని దిశనిర్దేశం చేశారు. 2013- 14 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టును అమలు చేయాలని భావించిన ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇందిర డైరీ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (మధిర విలేజ్ పేరిట) ఏర్పాటు చేసి పరిశ్రమ ఏర్పాటు కావలసిన భూమిని సైతం అలాట్మెంట్ చేయించారు. రాష్ట్ర పునర్విభజన జరిగిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టును కాగితాలకే పరిమితం చేసింది. ఈ ప్రాజెక్టు పట్ల సరైన అవగాహన లేకపోవడం, అమలు చేయాలన్న చిత్తశుద్ధి లోపించడం వల్ల పది సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా నిర్లక్ష్యానికి గురైంది. నియోజకవర్గ అభివృద్ధి పట్ల విజన్ ఉన్న నాయకుడు భట్టి విక్రమార్క తిరిగి ఈ ప్రాజెక్టును పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఇందిర డైరీ ఏర్పాటు కావడం వల్ల నియోజకవర్గంలోని డ్వాక్రా సంఘాల్లో ఉన్న 53 వేల మంది మహిళలు పాడి పారిశ్రామికవేత్తలుగా ఎదగనున్నారని ఆయన అన్నారు. వీరికి పాల ఉత్పత్తిపై వచ్చే ఆదాయంతో పాటు డైరీకి వచ్చిన లాభాల్లో కూడా వాటాదారులుగా కల్పించి లాభాలను పంచుతామన్నరు. వీరితోపాటు వ్యవసాయంపై అవగాహన కలిగిన నిరుద్యోగ యువతకు కూడా ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది మందికి ఉపాధి కలగనుందన్నారు. నిత్యం నాలుగు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి చేసే పరిశ్రమగా ఇందిరా డైరీ ఏర్పాటుకు భారీ ప్రణాళికలను ఆయన రూపొందించబోతున్నారు. అమూల్ కంపెనీకి మించి ఇందిరా డైరీని పెద్ద పరిశ్రమగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాజెక్టును మొదలు పెడుతున్నట్లు ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు.

# కనకదుర్గమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి దంపతులు





**ఖమ్మం, సూర్య బ్యూరో** బెజవాడ కనకదుర్గమ్మ తల్లిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతులు దర్శించుకున్నారు. వీరి వెంట మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి, శ్రీ లక్ష్మి దంపతులు కూడా ఉన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. తొలుత వైసీపీ ఎంపీ పీవీ మిథున్ రెడ్డి, ఆలయ కమిటీ బాధ్యులు మంత్రి పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. శాలువ, మెమొంటోను అందచేసి మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# నిరుపేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేసిన త్రీ టౌన్ ఎస్సై భవాని



**ఖమ్మం, సూర్య బ్యూరో** ఖమ్మం నగరంలోని ప్రకాశ్ నగర్ లో ఉన్న బాలు చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో, సోమవారం ట్రస్ట్ ఛైర్మెన్ సిహెచ్.బాలు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుపేద పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో త్రీ టౌన్ ఎస్సై వి.భవాని ముఖ్య అతిధిగా పాల్గొని చిన్నారులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ట్రస్ట్ ఛైర్మెన్ బాలు తో పాటుగా,సభ్యురాలు ప్రవళిక ను ఎస్సై భవాని అభినందించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఎస్సై ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మమ్మ, ఆలేఖ్య,కాశమ్మ,సింధు, సిహెచ్.శ్రీను,మధు తదితరులు పాల్గొన్నారు.




# మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేయాలి



**ఖమ్మం, సూర్య బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి చేయాలని సంఘం నేత,ఎస్.బి. ఐ.టి., ఆర్జెసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ కోరారు. సోమవారం ఖమ్మం నగరంలో జరిగిన సంఘం ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మూడవ వార్షికోత్సవ కార్యక్రమం లో ఆయన అతిధి గా పాల్గొని మాట్లాడారు. సమాజం లో ఎంతో ఘన చరిత్ర కలిగిన మున్నూరు కాపులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా వున్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు మున్నూరు కాపు ఫెడరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన ను అసోసియేషన్ బాధ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు కొత్తా సీతారాములు ఆకుల గాంధీ,శెట్టి రంగారావు, తాళ్ళూరి హనమంతరావు, అసోసియేషన్ బాధ్యులు నాగరాజు,రాంబాబు, అచ్యుతరావు,నాగేశ్వరరావు, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు...





# త్రివేణిలో మాక్ పార్లమెంట్

**ఖమ్మం, సూర్య బ్యూరో** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రైమరీ విద్యార్థుల చేత మాకు పార్లమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికార పక్షము విపక్షాల వలె రెండు వర్గాలుగా కూర్చుని జాతీయ సంపద సృష్టి, దేశంలో ఉన్న సమస్యలు, విద్య విజ్ఞానం వైద్యం మొదలైన రంగాలలో దేశం ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై చర్చించడం కార్యక్రమంలో పాల్గొన్న తల్లితండ్రులు, ఆహుతులందరినీ ఆకర్షించింది. చిన్నపిల్లలు కూడా ఎంత చక్కగా తయారై చర్చలో పాల్గొనడం ఎంతో ఆనందం కలిగించిందని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థిని విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీస్తామని పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ క్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

